తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి


మేడ్చల్ మల్కాజిగిరి  వికారాబాద్

బుధవారం

01 ఏప్రిల్ 2026

Follow :





నకిలీ కుల సర్టిఫికెట్‌తో...
టీచర్ కొలువు
ఒకే వ్యక్తి ఒక చోట ఎస్‌సీ.. మరో చోట ఎస్‌టీ

## నకిలీ కుల సర్టిఫికెట్‌పై

# టీచర్‌కు షోకాజ్ నోటీసు జారీ

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక టీం : డీఈఓ సుశీందర్ రావు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి: (జనంసాక్షి) :** నకిలీ కుల సర్టిఫికెట్‌తో టీచర్ ఉద్యోగం కొట్టేసిన ఘటనపై జనంసాక్షి దినపత్రికలో వచ్చిన వరుస కథనాలకు రంగారెడ్డి జిల్లా డిఈఓ సుశీందర్ రావు స్పందించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామంలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు రమణకు ఇప్పటికే షోకాజు నోటీసులు జారీ చేశామని తెలిపారు. పూర్తిస్థాయిలో విచారణకై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక టీమ్‌ను పంపిస్తున్నట్లు పేర్కొన్నారు. చదువుకునేటప్పుడు ఎస్సీ, ఉద్యోగం కొట్టేటప్పుడు ఎస్టీ సర్టిఫికెట్‌ను వాడినట్లు తెలుస్తుందని, అది చట్ట ప్రకారం నేరమని పూర్తి విచారణ తర్వాత సర్వీస్ నుంచి తొలగించే అవకాశం ఉందని తెలిపారు.

# మద్యం మత్తులో భార్య పిల్లలపై దాడి

### కొడుకు, భార్య మృతి

#### ప్రాణాపాయ స్థితిలో కూతురు ప్రణీత

**తలకొండపల్లి(ఆమనగల్) మార్చి 31 (జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా ఆమనగల్ పోలీస్ స్టేషన్ పరిధి పులిగోనిపల్లి తండాలో దారుణం చోటుచేసుకుంది..కుటుంబ కలహాల కారణంగా మద్యం మత్తులో ఉన్న సభావట్ రాందాస్ అనే వ్యక్తి తన భార్య కవిత(29), కుమారుడు హర్షవర్ధన్(5) కూతురు ప్రణీత(8)లపై రోకలితో దాడి చేశాడు.తలపై బలంగా మోదడంతో కవిత అక్కడికక్కడే మృతిచెందింది.పక్కనే ఉన్న హర్షవర్ధన్(హర్షిత్),(5)కుమార్తె ప్రణీతలపై (8)దాడి చేయగా హర్షిత్ మృతిచెందగా,ప్రణీత ప్రాణాపాయ స్థితిలో ఉంది.దీనికి సంబంధించి పులిగోనిపల్లి తండా గిరిజనులు,మహేశ్వరం ఏసీపీ జానకిరెడ్డి,ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.రాందాస్,కు భార్య కవిత,తోపాటు ముగ్గురు కూతుర్లు పవిత్ర(11), పావని (10) ప్రణీత,(8) కుమారుడు హర్షవర్ధన్ (5) ఉన్నారు. పవిత్ర, పావని ఇద్దరు ఆడపిల్లలు హాస్టల్లో ఉంటూ చదువుకుంటున్నారు.పదేళ్లుగా అతను మద్యానికి బానిసై తరచూ భార్యాపిల్లలతో గొడవపడేవాడు.కుటుంబ పెద్దలు,ఇరుగు



పొరుగువారు కాపురం మంచిగా చేసుకోవాలని హితబోధ చేసేవారు.గతంలో పోలీస్ స్టేషన్‌లో భర్తపై కవిత ఫిర్యాదు కూడా చేసింది.పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చి పంపినా రాందాస్ ప్రవర్తన మార్చుకోకుండా వేధిస్తుండేవాడని,చివరకు భార్యా పిల్లలను అంతమొందించినట్లు వారు తెలిపారు. ఆమనగల్ సూర్యలక్ష్మి కాటన్ మిల్లులో పనిచేస్తున్న రాందాస్ సోమవారం రాత్రి మద్యం తాగి వచ్చాడు.భార్యతో గొడవపడగా తెల్లవారుజామున చూసేసరికి భార్య,కుమారుడు చనిపోయి ఉన్నారని ఇరుగుపొరుగు వారు తెలిపారు.కొన ఊపిరితో ఉన్న ప్రణీతను పోలీసుల సహకారంతో ఉస్మానియా హాస్పిటల్‌కు తరలించగా ఆమె చికిత్స పొందుతోంది. సంఘటన స్థలాన్ని క్లూస్ టీమ్,ఏసీపీ జానకిరెడ్డి, ఆమనగల్, కడ్తాల్, తలకొండపల్లి ఇన్‌స్పెక్టర్లు వెంకటేశ్వర్లు,జానకిరామ్ రెడ్డి, గంగాధర్, ఎస్సై సీతా రాంరెడ్డి పరిశీలించారు.

హత్యకు రాందాస్ వాడిన రోకలి, అక్కడే ఉన్న కత్తిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.నిందితుడు రాందాస్ పోలీస్ అదుపులో ఉన్నాడు.మృతురాలి అక్క ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. హత్యలో ఇంకా ఎవరైనా పాల్గొన్నారా అనే కోణంలో దర్యాప్తు చేస్తామని ఏసీపి తెలిపారు.ఏసీపి జానకి రెడ్డి తన ప్యాకెట్ మనీ రూ.5 వేలు ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.



# రేడియల్ రోడ్డుకు రైతులు సహకరించాలి

### అపోహలు సృష్టించవద్దు : అదనపు కలెక్టర్ కె.చంద్రారెడ్డి • రేడియల్ రోడ్డు భూ సేకరణపై ప్రశ్నలు జవాబులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి)** రంగారెడ్డి జిల్లా పరిధిలోని శంషాబాద్ నుంచి వికారాబాద్ జిల్లా లగచర్ల వరకు రేడియల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు శంషాబాద్, షాబాద్, కొందుర్గు, చౌదరిగూడ మండలాల పరిధిలో 200 మందికిపైగా రైతుల నుంచి సుమారు 150 నుంచి 200 ఎకరాల పట్టా భూమిని సేకరించనుంది. ఇందులో భాగంగా కొందుర్గు మండల పరిధిలోని చుక్కమేట్టు మూట్పూరు చిన్న ఉమ్మేంత్యాల లాలాపేట్ మధ్యలో, చౌదర్‌గూడ మండల పరిధిలోని లచ్చంపేట తుమ్మలపల్లి లో రైతుల నుండి భూమిని సేకరించాలనే పనిలో భాగంగా మంగళవారం నాడు రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రరెడ్డి ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్‌గా






కొందుర్గు మండలం ఉమ్మేంత్యాల గ్రామంలో రేడియల్ రోడ్డు కోసం భూసేకరణ పునరావాస పథకంపై నిర్వహించిన గ్రామ సభకు హాజరై రైతులతో మాట్లాడారు. రేడియో రోడ్డుకు రైతులు సహకరించాలని అపోహలు సృష్టించవద్దని పట్టా అసైన్డ్ రైతులకు ఒకే ధర నిర్ణయించి 2013 భూ సేకరణ చట్ట ప్రకారం రైతులకు నష్టపరిహారం అందజేస్తామన్నారు. అయితే ఎకరాకు నష్టపరిహారం ఎంత చెల్లిస్తారో స్పష్టంగా తెలపాలని భూమికి భూమి లేదంటే తగిన నష్టపరిహారం ఇవ్వాలని తము ఎన్నో ఏళ్లుగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నామని తమ భూమి కోల్పోతే మార్కెట్ ధరతో పాటు పునరావాస చర్యలు కూడా ప్రభుత్వమే చేపట్టాలని రైతులు డిమాండ్ చేశారు.

#### అభివృద్ధి పేరుతో విధ్వంసం సృష్టించొద్దు : తిరుమలయ్య( పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి)



రేడియల్ రోడ్డు నిర్మాణ ప్రక్రియలో భాగంగా అభివృద్ధి పేరుతో విధ్వంసం సృష్టించవద్దని వెంటనే ఈ ప్రాజెక్టును విరమించుకోవాలి. ప్రజల జీవితాలను విధ్వంసం చేసే ఈ ప్రక్రియలు మానుకోవాలి. ఈ రోడ్డు నిర్మాణాలు కేవలం పెట్టుబడిదారులకు కార్పొరేట్లకు పరిశ్రమల యాజమాన్యాల కోసం తప్ప రైతులకు ప్రజలకు మేలు చేసేవి కావు. ఇప్పటికీ గ్రామీణ గిరిజన తండాల్లో రోడ్లు లేని ప్రాంతాలు ఎన్నో ఉన్నాయి. ఆ ప్రాంత ప్రజల ఇబ్బందులు పడుతున్నా పాలకులు వాటిని పట్టించుకోవడంలేదు. ఇలాంటి రోడ్ల పేరు మీద రైతులు భూములు కోల్పోతున్నారు.

#### రైతులకు అన్యాయం చేయ్యవద్దు : యూటీఎఫ్ ఫరూక్‌నగర్ మండల ప్రధాన కార్యదర్శి బిజిలి సత్యం



రేడియల్ రోడ్డు పేరుతో నిరుపేద రైతులకు అన్యాయం చేయవద్దు. అభివృద్ధి పేరుతో ప్రజల జీవితాలను విధ్వంసం చేయకూడదు. ఈ రోడ్డు రవాణా వ్యవస్థలు బడా పెట్టుబడిదారుల పారిశ్రామిక వర్గాలకు మేలు చేసేవే తప్ప రైతులకు ప్రజలకు మేలు చేసేవి కావు. ఎన్నో ఏండ్లుగా అదే భూమిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న రైతులు ఇబ్బందులు పడే దుస్థితి పాలకులు తెవొద్దు.

## ఉప్పల్ కూరగాయల మార్కెట్‌లో స్వచ్ఛమైన మంచినీటి సౌకర్యం ప్రారంభం



**ఉప్పల్, (జనంసాక్షి):** ఉప్పల్ కూరగాయల మార్కెట్‌లో వ్యాపారులు , వినియోగదారుల కోసం స్వచ్ఛమైన మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. రూ.11 లక్షల వ్యయంతో ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్‌ను ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గత ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఈ ప్రాజెక్ట్‌ను అమలు చేసినట్లు తెలిపారు.మార్కెట్‌లోని చిరు వ్యాపారులు, వినియోగదారులకు ఈ నీటి సదుపాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో మార్కెట్‌కు వచ్చినప్పుడు మంచినీటి సమస్యను వ్యాపారులు తెలియజేయగా, దానిని పరిష్కరించేందుకు ఈ వాటర్ ఫిల్టర్‌ను ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు.అదేవిధంగా, ఈ ప్రాజెక్ట్ నిర్వహణ బాధ్యతలను మహిళల పొదుపు సంఘాలకు అప్పగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వ్యాపారులు, మహిళా సంఘాల సభ్యులు , పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులుగా తోకల శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు



**రాజేంద్రనగర్, (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులుగా నియమితులైన తోకల శ్రీనివాస్ రెడ్డి ని కిస్మత్‌పూర్ మాజీ ఉప సర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నిరుడు శేఖర్ ముదిరాజ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ, పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తున్న శ్రీనివాస్ రెడ్డి కి రాష్ట్ర స్థాయిలో బాధ్యతలు దక్కడం గర్వకారణమని పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో నియోజకవర్గంలో బీజేపీ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో శ్రీనివాస్ రెడ్డి కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో పార్టీని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దేందుకు కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు.

## వెంకట్ రెడ్డి నగర్ డివిజన్‌కు రూ.1.29 కోట్లు

**అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు నిధుల మంజూరు**

**ఉప్పల్, మార్చి 31 (జనంసాక్షి):** ఉప్పల్ నియోజకవర్గంలోని వెంకట్ రెడ్డి నగర్ డివిజన్‌కు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి పనుల కోసం రూ.1 కోటి 29 లక్షల నిధులు మంజూరు అయ్యాయి. ఈ నిధులతో డివిజన్‌లోని పలు కాలనీల్లో మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపట్టనున్నారు.ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఈ నిధుల మంజూరు ప్రొసీడింగ్స్‌ను ఆయా కాలనీ అసోసియేషన్ ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు.వెంకట్ రెడ్డి నగర్ డివిజన్‌ను మేడ్చల్-మల్కాజ్‌గిరి కార్పొరేషన్‌లో ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. త్వరలోనే మిగతా కాలనీలలో కూడా అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించనున్నట్లు వెల్లడించారు.నిధుల మంజూరుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు పరమేశ్వర్ రెడ్డికి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్‌తో పాటు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. మంజూరైన నిధులతో సత్యానగర్ కాలనీలో రూ.24 లక్షలు, లక్ష్మీ శ్రీకాంత్ నగర్ కాలనీలో రూ.41 లక్షలు, శ్రీనగర్ కాలనీలో రూ.16 లక్షలు, బాలకృష్ణ నగర్‌లో రూ.48 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టనున్నారు.



## బండారి రాజిరెడ్డి కారిడార్"గా ఎలివేటెడ్ కారిడార్‌కు నామకరణం

**జి.ఓ. ఎం.ఎస్. నెం.104పై ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హర్షం**



**ఉప్పల్, మార్చి 31 (జనంసాక్షి):** ఉప్పల్ నుంచి నారపల్లి వరకు నిర్మాణంలో ఉన్న ఎలివేటెడ్ కారిడార్‌కు "బండారి రాజిరెడ్డి కారిడార్"గా నామకరణం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. ఎం.ఎస్. నెం.104పై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారనున్న ఈ కారిడార్‌కు ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి పేరును ఇవ్వడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు.ఉప్పల్ రింగ్ రోడ్ వద్ద నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యంగా సంబంధిత శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తూ, ప్రజా సేవలో విశేష కృషి చేసిన నేతల సేవలను గుర్తించి వారి పేర్లను ఇలాంటి కీలక ప్రాజెక్టులకు ఇవ్వడం అభినందనీయమని అన్నారు. బండారి రాజిరెడ్డి ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి చేసిన సేవలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తుచేశారు. ఆయన హయాంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పటికీ ప్రజలకు ఉపయోగపడుతున్నాయని తెలిపారు. అలాంటి నాయకుడి పేరును ఈ ఎలివేటెడ్ కారిడార్‌కు ఇవ్వడం ద్వారా ఆయన సేవలకు గౌరవం తెలిపినట్లవుతుందని పేర్కొన్నారు. ఉప్పల్ నుంచి నారపల్లి వరకు నిర్మాణంలో ఉన్న ఈ ఎలివేటెడ్ కారిడార్ పూర్తయితే ట్రాఫిక్ సమస్యలకు గణనీయంగా ఉపశమనం కలుగుతుందని, రోజూ వేలాది మంది ప్రయాణికులకు ఇది ఎంతో ఉపయోగకరంగా మారుతుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. నగర పరిధిలో పెరుగుతున్న వాహన రద్దీని తగ్గించడంలో ఈ ప్రాజెక్ట్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.ఇది ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి ఒక ముఖ్యమైన ముందడుగని పేర్కొన్న ఎమ్మెల్యే, భవిష్యత్తులో మరిన్ని మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం సహకారం అందించాలని ఆకాంక్షించారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు తాను కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు.ప్రజల ఆశయాలను నెరవేర్చడం తన ముఖ్య లక్ష్యమని, ప్రజలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎల్లమ్మ చెరువు పరిరక్షించాలంటూ బీఆర్ఎస్ నేతల డిమాండ్



**రాజేంద్రనగర్, (జనంసాక్షి):** నార్సింగ్ సర్కిల్ మణికొండ పరిధిలోని ఎల్లమ్మ చెరువు ను కబ్జా చెరనుంచి మున్సిపల్, హైడ్రా అధికారులు కాపాడాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం "ప్రజలతో ప్రజలకోసం" కార్యక్రమంలో భాగంగా ల్యాంకో హిల్స్ సమీపంలోని ఎల్లమ్మ చెరువును పరిశీలించారు. ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తం అక్కడికి వెళ్లిన నాయకులకు స్థానికులు చెరువు దుస్థితిని వివరించారు.ప్రకృతి సిద్ధమైన దుర్గం చెరువు, మల్కం చెరువు, ఖాజాగూడా చెరువు, ఎల్లమ్మ చెరువు, బుల్కాపూర్ నాలా, పందెం వాగు, ఇబ్రాహింబాగ్ మార్గంగా మూసీ నదిలోకి నీటి ప్రవాహం సాగేదని తెలిపారు. అయితే ప్రస్తుతం ఎల్లమ్మ చెరువు పరిసర బఫర్ జోన్ భూములు బిల్డర్ల ఆక్రమణలకు గురై చెరువు విస్తీర్ణం తగ్గిపోయిందని, సర్వే నంబర్ 215లో ఉన్న 22 ఎకరాల 26 గుంటల చెరువు కుంచించుకుపోయిందని పేర్కొన్నారు. అలాగే ఏడు వ్యవసాయ బావులు కనుమరుగయ్యాయని వాపోయారు.ఇప్పుడేమో చెరువు మురుగు నీటితో నిండిపోయి, పారుదల మార్గాలు డ్రైనేజీ పైపులుగా మారిపోయాయని స్థానికులు తెలిపారు. హైడ్రా అధికారులు స్పందించి చెరువు సర్వే చేసి హద్దులు నిర్ణయించి, ప్రభుత్వ భూములను రక్షిస్తూ సుందరీకరణ చేపట్టాలని కోరారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు తక్షణమే ప్రభుత్వ యంత్రాంగం స్పందించి చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు సీతారం ధూళిపాళ, కుంభగళ్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్ తదితరులు డిమాండ్ చేశారు.

## మహాలక్ష్మి పథకం విజయోత్సవాలు ఘనంగా

**ఉచిత బస్సు ప్రయాణంతో కోట్లాది మహిళలకు లబ్ధి**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి):** మహిళల కోసం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పిస్తున్న మహాలక్ష్మి పథకం ప్రారంభించి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా, జిల్లాస్థాయిలో విజయోత్సవాలు ఘనంగా నిర్వహించారు. 2023 డిసెంబర్ 9న ప్రారంభమైన ఈ పథకం ద్వారా ఇప్పటివరకు సుమారు 290.27 కోట్ల మహిళా ప్రయాణికులు లబ్ధి పొందినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లాలో ఆల్వాల్ సఖి కేంద్రంలో జిల్లా స్థాయి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి మహిళా ప్రయాణికులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, సమాఖ్య నాయకులను ఆహ్వానించారు. వేడుకల్లో పాల్గొన్న మహిళలు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా తమకు కలిగిన ప్రయోజనాలను, ఆర్థికంగా పొందుతున్న లాభాలను పంచుకున్నారు. ఈ పథకం వల్ల ఉపాధి, విద్య, ఆరోగ్య సేవలకు సులభంగా చేరుకుంటున్నామని తెలిపారు. ఈ





కార్యక్రమంలో మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారులు, సీడీపీఓలు, సూపర్వైజర్లు, సఖి సిబ్బంది, జిల్లా మహిళా సంక్షేమ కార్యాలయ సిబ్బంది, డీసీపీయూ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**జిల్లేడ్ చౌదరి గూడా (జనంసాక్షి):** జిల్లెడ్ చౌదరి గూడ మండలానికి మంజూరైన చెక్కులను స్థానిక నాయకుల చేత లబ్ధిదారులకు అందచేత షాద్ నగర్ నియోజకవర్గం జిల్లేడు చౌదరి గూడ మండలానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసు మేరకు మంజూరైన చెక్కులను స్థానిక నాయకుల చేతుల మీదుగా అందజేశారు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. చౌదరిగూడెం మండలంలోని ఎదిర గ్రామానికి చెందిన ఉరడి లక్ష్మమ్మ, చౌదరిగూడెం గ్రామానికి చెందిన వడ్డే అమృత,పద్మారం గ్రామానికి చెందిన బొమ్మగల నరసింహులు, పిర్జాపూర్ గ్రామానికి చెందిన ఈద ఆశన్న,తుమ్మలపల్లి గ్రామానికి చెందిన పిట్ట బుచ్చయ్య, చలివేంద్రం పల్లి గ్రామానికి చెందిన పి.హాసిని,పెద్ద ఎలికిచర్ల గ్రామానికి చెందిన బొట్ల సాయిచరణ్,లచ్చంపేట గ్రామానికి చెందిన చుక్క కుమార్ లకు మంజూరైన చెక్కులను స్థానిక నాయకులు లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లెడ్ చౌదరిగూడ మండల మాజీ జడ్పీటీసి సభ్యులు స్వరూప రాములు, మాజీ ,బీఆర్ఎస్ సినియర్ నాయకులు మహాదేవ్ పూర్ సర్పంచ్ అనూషరవీందర్ రెడ్డి,జిల్లెడ్ చౌదరి గూడ మండల మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షులు బాబు రావు,సీనియర్ నాయకులు,సింగపూర్ రాంరెడ్డి ,రమేష్ నాయక్,మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు మోహనా చారి,వివిధ గ్రామల సర్పంచులు రవి నాయక్, అక్రమ్ భాయ్,విజయ దామోదర్ రెడ్డి, వెంకటయ్య,సోనీ శేఖర్,కన్న జంగయ్య, రామ్ చరణ్,వెంకట్ రాములు,ఉప సర్పంచ్లు కన్న మల్లేష్,దిమా గణేష్, గొడవనపల్లి భాస్కర్,గుడిసె బాలరాజ్, ఇంద్రానగర్ శేఖర్, మాజీ డైరెక్టర్ అబ్దుల్ జబ్బర్,మాజీ సర్పంచ్‌లు హనుమంత్ రెడ్డి,నర్సింగరావు,గౌస్ భాయ్,హరి నాయక్,అగ్రహారం శ్రీశైలం,మాజీ ఎంపీటీసీ రమేష్, నాయకులు ఎండీ అజ్మీరి, ఇస్మాయిల్, శ్రీనివాస్ రెడ్డి,పాలమూరు జగదీష్,అన్వర్ బాయ్, గోడుగొని నర్సింలు,కొండి రమేష్,వడ్డే నవీన్ పొట్టి రఘు బాసు, నరసింహులు,రాం రెడ్డి భూపాల్ రెడ్డి,పంది శ్రీనివాస్,చెన్నారెడ్డి గూడ బాలరాజ్, శ్రీరామ్,మాసుల నరేష్,శేఖర్,వినోద్ నాయక్ మన్యా నాయక్,మల్లేష్, కార్తీక్,లక్ష్మీదేవి పల్లి రాజశేఖర్, లాలు,లచ్చంపేట బాలరాజ్, గందె వెంకటేష్,లచ్చంపేట వెంకటరెడ్డి, రామ్ రెడ్డి, గోపాల్ రెడ్డి.శ్రీనివాస్ రెడ్డి, అలీం పాషా,వెంకట్ రెడ్డి, హరీశ్వర్ రెడ్డి,వీరయ్య, నర్సింహా, హనుమంత్,బాలరాజ్,నవీన్,యాదయ్య,చందు,మల్లేష్,మాజీ మండల యువత యువత అధ్యక్షులు నవీన్ పటేల్, సోషల్ మీడియా అధ్యక్షులు సత్యం ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక మేజిస్ట్రేట్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

### మేడ్చల్ జిల్లా కోర్టులో మార్నింగ్ కోర్టుల నిర్వహణకు అవకాశం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 31 (జనంసాక్షి):** మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా కోర్టు పరిధిలో మార్నింగ్ కోర్టులకు అధ్యక్షత వహించేందుకు ఒక ప్రత్యేక మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్/రెండవ తరగతి ప్రత్యేక జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ పోస్టుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్ జడ్జి కార్యాలయం వెల్లడించింది. ఈ పోస్టుకు ఎంపికైన అభ్యర్థి వారానికి ఐదు రోజులు (సోమవారం నుంచి శుక్రవారం వరకు) ఉదయం 7.30 నుండి 10.30 గంటల వరకు కోర్టు నిర్వహించాల్సి ఉంటుంది. నెలకు రూ.45,000 గౌరవ వేతనం, అదనంగా రూ.5,000 ప్రయాణ భత్యం చెల్లించబడుతుంది. పదవీకాలం ఒక సంవత్సరం గా ఉంటుంది. అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా నోటిఫికేషన్ మరియు దరఖాస్తు ఫారమ్‌ను డౌన్‌లోడ్ చేసుకొని, అవసరమైన పత్రాలతో పాటు రెండు ప్రతులుగా ఏప్రిల్ 17, 2026 సాయంత్రం 5 గంటలలోపు మల్కాజ్గిరి, కూషాయిగూడలోని ప్రిన్సిపల్ జిల్లా , సెషన్ జడ్జి కార్యాలయానికి సమర్పించాలి. ఈ పోస్టుకు అర్హతగా పదవీ విరమణ పొందిన న్యాయాధికారులు, న్యాయ సేవలలో పనిచేసిన అధికారులు, లా డిగ్రీ కలిగిన కోర్టు సిబ్బంది, కనీసం ఐదు సంవత్సరాల అనుభవం ఉన్న న్యాయవాదులు లేదా మేజిస్టీరియల్ అధికారాలు వినియోగించిన విశ్రాంత గెజిటెడ్ అధికారులు అర్హులు. పదవీ విరమణ చేసిన న్యాయాధికారులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. అభ్యర్థులు 01-01-2026 నాటికి 65 సంవత్సరాల వయస్సుకు చేరడానికి కనీసం రెండు సంవత్సరాల గడువు ఉండాలి. ప్రాక్టీసింగ్ న్యాయవాదులు, ప్రజాప్రతినిధులు, శిక్షార్హ చర్యలకు లోనైనవారు, నైతిక దుష్ప్రవర్తన కేసుల్లో నిందితులు, దివాలా తీసిన వ్యక్తులు , ప్రభుత్వ కాంట్రాక్టర్లకు ఈ నియామకానికి అర్హత ఉండదని స్పష్టం చేశారు. గడువు తేదీ తర్వాత అందిన దరఖాస్తులు పరిగణించబడవని, నియామక ప్రక్రియలో ఎటు వంటి ప్రయాణ భత్యం చెల్లించబడదని తెలిపారు. అవసరమైతే నోటిఫికేషన్‌ను రద్దు చేసే హక్కు నియామక అధికారికి ఉంటుందని పేర్కొన్నారు.

# పేదింటి ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సాయం

### పెళ్లి కానుకగా రూ,10 వేలు అందించిన సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్



**తలకొండపల్లి మార్చి 31(జనంసాక్షి):** గ్రామంలోని ఆడబిడ్డల పెళ్లిళ్లకు తనవంతు సహాయం అందించడం ఆనందంగా ఉందని రాంపూర్ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ అన్నారు.మండల పరిధిలోని రాంపూర్ లో సామాజిక బాధ్యతతో పేదలకు సేవలను అందిస్తూ మంచి మనసును చాటుకుంటున్నారు.మంగళవారం గ్రామానికి చెందిన బతికె గెలవమ్మా-కీ.శే.లక్ష్మయ్య కుమార్తె అంజలి పెళ్లికి కానుకగా రూ,10 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు.సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాటను మరోసారి నిలబెట్టుకున్నారు.అదేవిధంగా గ్రామ ఉప సర్పంచ్ సప్పిడి ఆంజనేయులు 50 కేజీల బియ్యం,మాజీ సర్పంచ్ దుర్గపురం మన్నెమ్మ యాదయ్య 50 కేజీల బియ్యం,మాజీ ఎంపిటిసి కటికెల భీమమ్మ యాదయ్య 50 కేజీల బియ్యం బ్యాగులను అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ యెన్నం మోహన్ రెడ్డి,మాజీ టెంపుల్ చైర్మన్ సప్పిడీ జానయ్య,వార్డు సభ్యులు సునీత-కృష్ణయ్య,దొరిబాయి లాలమ్మ జంగయ్య,కటికల మధు యాదవ్,కాకి రాము,మాజీ వార్డు సభ్యులు మీసాల ఆంజనేయులు, షర్ఫుద్దీన్, సలీం,పాండు రెడ్డి,మొక్తాల నరసింహా,బాలయ్య,కాజమీయా,సామెల్,యువ నాయకులు యాదయ్య,శేఖర్,బోదాస్ నరసింహా ,శ్రీశైలం, మహేష్, చిన్నయ్య, మహేష్,సప్పిడి మహేష్,శివ,పాల్గొన్నారు.

# గ్రామా అభివృద్దే లక్ష్యం

- మోత్కూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా
- సీసీ రోడ్డు పనులు ప్రారంభం
- సర్పంచ్ కొత్తపేట ఆనంద్



**దోమ (జనంసాక్షి):** దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో సర్పంచ్ కొత్తపేట ఆనంద్ ఆధ్వర్యంలో బుధవారం గ్రామపంచాయతీ పరిధిలోని ఎంజి ఎన్ఆర్ ఈజీఎస్ సీసీ రోడ్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మోత్కూర్ గ్రామాన్ని అభివృద్ధి చేయడమేఆదర్శ ప్రథమ లక్ష్యం అన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించి అభివృద్ధిని కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కొత్తపేట రాఘవేందర్, చెన్నయ్య, మెనూ, కొత్తపేట రామ చంద్రయ్య, సిత్వ కృష్ణయ్య, నరేష్, చంద్రయ్య, గ్రామస్తులు, పాల్గొన్నారు.

# 50 ట్రాక్టర్ల ఇసుక డంపులు సీజ్..

### నేడు వేలంపాట:ఆర్.ఐ శిరీష



**బొంరాస్ పేట, (జనంసాక్షి):** మండల పరిధిలోని దుప్చర్ల గ్రామ వాగు శివారులో అక్రమంగా నిల్వ ఉంచిన 50 ట్రాక్టర్ల ఇసుక డంపులను మంగళవారం సీజ్ చేయడం జరిగిందని ఆర్ఐ శిరీష వెల్లడిం చారు. బుధవారం ఉదయం 11 గంటలకు స్వాధీనం చేసుకున్న ఇసుకకు వేలంపాట నిర్వహించడం జరుగుతుందన్నారు.

# జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో

### ప్రతిభ చూపిన విద్యార్థులు

### రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 31 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర క్రీడా పోటీల్లో భాగంగా 4వ తరగతి విభాగానికి చెందిన రాష్ట్ర స్థాయి పోటీలకు సంబంధించి జిల్లా స్థాయి పోటీలను హకీంపేట్‌లో నిర్వహించినట్లు జిల్లా యువజన మరియు క్రీడల అధికారి దామోదర్ రెడ్డి తెలిపారు. ఈ జిల్లా స్థాయి పోటీలలో మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లాలోని వివిధ మండలాల నుండి సుమారు 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మొత్తం 9 విభాగాలలో ఈ పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీల ఆధారంగా ఎంపికైన విద్యార్థులను రాష్ట్ర స్థాయి పోటీలకు పంపిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలు ఏప్రిల్ 29, 2026 నుండి ప్రారంభం కానున్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల అధికారి దామోదర్ రెడ్డి, పీఈటీలు, కోచ్‌లు, ఫిజికల్ ఎడ్యుకేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# శాసనసభలో అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్

### బిల్లును ఆమోదించడం చారిత్రాత్మకం

### కాంగ్రెస్ పార్టీ తాండూర్ లీగల్ సెల్ ఇంచార్జ్ జిలాని



**తాండూరు (జనంసాక్షి):** శాసనసభలో అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ బిల్లును ఆమోదించడం చారిత్రాత్మకమని కాంగ్రెస్ పార్టీ తాండూర్ లీగల్ సెల్ ఇంచార్జ్ జిలాని పేర్కొన్నారు. మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాది జిల్లాని మాట్లాడుతూ తెలంగాణ శాసనసభలో అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ బిల్లును శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించడం చారిత్రాత్మక నిర్ణయం అని న్యాయవాది జిలాని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాదుల భద్రత కోసం తీసుకున్న కీలక నిర్ణయానికి ప్రశం సలు వెల్లువెత్తుతున్నాయని జిలాని అన్నారు. బెదిరింపులు, అవమానాలకు అడ్డుకట్ట వేసేందుకు రూపొందించిన "అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లు"ను ఆమోదించినందుకు కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ఇన్‌చార్జ్ అడ్వొకేట్ జిలాని రాష్ట్ర ముఖ్యమంత్రి , మంత్రి మండలికి మరియు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో న్యాయవాదులపై జరుగుతున్న దాడులు, బెదిరింపులు, అవమానాలకు అడ్డుకట్ట వేసేందుకు రూపొందించిన "అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లు"ను ఆమోదించినందుకు కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ఇంచార్జ్ జిలాని కృతజ్ఞతలు తెలిపారు. ఈ యొక్క చట్టం న్యాయవాదులు వారి కుటుంబ సభ్యుల పై హింసకు పాల్పడే వ్యక్తులకు 6 నెలల నుంచి 3 సంవత్సరాల వరకు జైలు శిక్షతో పాటు 25 వేల నుంచి 50 వేల వరకు జరిమానా కూడా విధిస్తారని అన్నారు. న్యాయవాదుల ఆస్తులకు నష్టం కలిగిస్తే, అందుకు సంబంధించిన నష్టాన్ని న్యాయస్థానం ద్వారా నిర్ధారించి పరిహారం అందుతుందని తెలిపారు.

# సమాజానికి సేవే నా బాధ్యత పోతురాజు మల్లేష్



**చేవెళ్ల, (జనంసాక్షి):** సమాజానికి తోడ్పాటు అందించడం తన బాధ్యతగా భావిస్తున్నానని పోతురాజు మల్లేష్ అన్నారు. తల్లి సత్యమ్మ వర్ధంతి సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దామరగిద్ద వార్డుకు చెందిన ఆయన మంగళవారం శంకర్‌పల్లి మండలంలోని ప్రొద్దుటూరు గ్రామంలోని వాల్మీకి గురుకులం ఆశ్రమంలో అనాథ పిల్లలకు భోజన విందు నిర్వహించారు. చిన్నారులకు స్వయంగా వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు. ప్రతి ఏడాది ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని తెలిపారు. ఆశ్రమ నిర్వాహకుడు నాయుడు మల్లేష్ కుటుంబం సేవాభావాన్ని కొనియాడారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ

**శామీర్ పేట, (జనంసాక్షి):** శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. మండల కేంద్రం శామీర్ పేటలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళ వారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద గౌడ్ సంఘం ఆధ్వర్యంలో అన్న దానం చేపట్టగా శామీర్ పేటకు చెందిన కీ శే బత్తిని ఈశ్వర్ గౌడ్ కుటుంబ సభ్యులు, గుర్రపు విష్ణు కుటుంబ సభ్యులు, చింతల కృష్ణ కుటుంబ సభ్యులు, దేశ మురళి గౌడ్ కుటుంబ సభ్యులు, దేశం శ్రీకాంత్ గౌడ్, ఆప్కారి నరేష్ గౌడ్, డిజీ వెంకటేష్ గౌడ్ అన్నదానానికి సహకరించగా కేశవరంకు చెందిన జగన్ 50 కిలోల బియ్యం అందజేశారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

# ఉప్పల్‌లో చలివేంద్రం ప్రారంభం

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు



**ఉప్పల్ మార్చి 31 (జనంసాక్షి):** ఉప్పల్ చిల్కానగర్ డివిజన్‌లోని పిస్తా హౌస్ చౌరస్తాలో ఉప్పల్ ఆర్య సమాజ్ మరియు తపస్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.ఆచార్య వేద సింధు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పాల్గొని ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. వేసవి కాలంలో దాహార్తిని తీర్చేందుకు ప్రతి సంవత్సరం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా గీతా ప్రవీణ్ మాట్లాడుతూ, తపస్య ఫౌండేషన్ ద్వారా ప్రతి సంవత్సరం మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం ద్వారా ప్రజల్లో సేవాభావాన్ని పెంపొందిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, స్థానిక కార్యకర్తలు, అలాగే ఆర్య సమాజ్ మరియు తపస్య ఫౌండేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉమెన్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభం



**దుద్యాల, (జనంసాక్షి):** ఆపరేషన్ మిర్సి ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం చిల్మల్ మైలారం గ్రామంలో ఉమెన్ డెవలప్మెంట్ సెంటర్ ను ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ బాలప్ప, ఓఎంఐఎఫ్ జిల్లా కోఆర్డినేటర్ నారాయణ హాజరై ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ నాలుగు నెలలు ఉచితంగా కుట్టు మిషన్ నేర్చుకోవడానికి అవకాశం కల్పించడం జరిగిందని ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 వరకు ఉచిత కుట్టు మిషన్ పై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. గ్రామస్తులకు చక్కటి అవకాశం కలిచిన ఓఎంఐఎఫ్ ప్రతినిధులకు గ్రామ మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.

# ముగిసిన వార్డు మెంబర్ల శిక్షణ తరగతులు



**మర్పల్లి (జనంసాక్షి):** మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో జరుగుతున్న గ్రామపంచాయతీ వార్డు సభ్యుల శిక్షణ తరగతులు మంగళవారం ముగిసాయి. మార్చి 25 నుండి మార్చి 31 వరకు తెలంగాణ గ్రామీణ అభివృద్ధి సంస్థ వారు నిర్వహించిన శిక్షణ తరగతుల్లో నేర్చుకున్న అంశాలు తమ ఐదు సంవత్సరాల పదవీకాలంలో ఎంతో గానో దోహదపడతాయని ఈ సందర్భంగా పలువురు వార్డు సభ్యులు పేర్కొన్నారు. శిక్షణ తరగతులు ముగింపు సందర్భంగా మర్పల్లి గ్రామ వార్డు సభ్యులకు ఎంపీడీవో శ్రీనివాస్ చేతిలో మీదగా సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శిలు లక్ష్మీకాంత్, రవిశెట్టి, ఉప సర్పంచ్ కొప్పుల ప్రభు, వార్డు సభ్యులు దామోదర్, గోపాల్, భరత్ , కవిత, చంద్రకళ, సులోచన, రేఖ, పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతోనే గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం

**గ్రామ సర్పంచ్ మంగలి శివనీల లక్ష్మణ్**

**నవాబుపేట్ మార్చి 31(జనంసాక్షి):** ప్రజలందరి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగాపని చేస్తానని యావపూర్ గ్రామ సర్పంచ్ మంగలి శివనిలా లక్ష్మణ్ అన్నారూ. మంగళవారం నవాబుపేట్ మండల పరిధిలోని యావాపూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 10 లక్షలు సిసి రోడ్లకు ఉప సర్పంచ్ లక్ష్మీ ప్రవీణ్ కుమార్ తో కలిసి సర్పంచ్ శివ నీలా లక్ష్మణ్ సిసి రోడ్లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా గ్రామంలోని అన్ని వార్డులను అభివృద్ధి చేస్తానని అన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ వచ్చిన 10 లక్షలు నిధులు మంజూరైన సందర్భంగా 200 మీటర్లు సిసి రోడ్లు పనులు పూర్తి చేస్తామన్నారు. గ్రామం ప్రజలు ప్రతి ఒక్కరు భాగస్వాములై గ్రామం పంచాయతీకి సహకరించినట్లయితే గ్రామా అభివృద్ధికీ సహకరించాలని ఆమె అన్నారు. గ్రామానికి నిధులు కేటాయించిన చేవెళ్ల కాంసెస్సీ ఇన్చార్జి పామేనా బీమ్ భరత్.. కు గ్రామం తరపున ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన గ్యారంటీలను పూర్తిగా విఫలం అయ్యేవిధంగా



కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని ఆమె అన్నారు. మొట్టమొదటిగా మహిళలకు ఉచిత బసౌకర్యం, ఉచితంగా200 యూనిట్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం, రైతుబంధు,రైతు బీమా, అండర్ డ్రైనేజీలు, వీధిలైట్లు, గ్రామాలలోని ఉన్న సమస్యలు గత మూడు నాలుగు సంవత్సరాల లోపు గ్రామాన్ని ఆదర్శవంతంగా చేయడమే నా లక్ష్యమన్నారు. గ్రామంలోని కొంతమంది యువజన సంఘాల నాయకులు ఎన్ని పనులు చేసిన అడ్డంకులు చేస్తున్నారు. ఎంతమంది వచ్చి ఎన్ని పనులకు అడ్డంగించిన కాంగ్రెస్ ప్రభుత్వం ముందంజలో ఉండి ప్రజల సమస్యలు పూర్తిగా తీర్చి దిద్దుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పంచాయతీ వారి సబ్బులు సంజీవులు, కుమార్, మహేందర్,నర్సింలు శివరెడ్డి, వెంకట్ రెడ్డి, లక్ష్మి, గ్రామ పెద్దలు మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యువజన సంఘాల నాయకులు డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా దేవర యంజాల్లో హంస సేవ వేడుకలు



**శామీర్ పేట్, మార్చి 31(జనంసాక్షి):** మల్కాజిగిరి కార్పొరేషన్ పరిధిలోని శామీర్‌పేట్ డివిజన్, దేవరయాంజాల్ గ్రామంలోని శ్రీ సీతారామ స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా హంససేవ వైభవంగా నిర్వహించారు. దేవస్థానం ఈవో వీరేశం పర్యవేక్షణలో దాతల సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది.అర్చకులు కందాళ సీతారామ చార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం స్వామివారిని హంస వాహనంపై అలంకరించి గ్రామ ప్రధాన వీధుల్లో ఊరేగించారు.ఈ సందర్భంగా భక్తులు హారతులు పట్టి,భజనలు చేస్తూ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి,దేవస్థానం మాజీ ఛైర్మన్లు పేండం లక్ష్మినారాయణ, దాసరి గోపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ గోల్డ్ శ్రీనివాస్,బీజేపీ మున్సిపల్ మాజీ అధ్యక్షులు పట్నం నర్సింహారెడ్డి,మాజీ ధర్మకర్తలు పట్నం నర్సింహారెడ్డి,బక్కోల శ్రీనివాస్,భక్తులు పేండం యాదగిరి,రంగప్పగారి బాలింగ్ గౌడ్,కౌడే శ్రీశైలం,బర్ల అనంత రెడ్డి, కౌడే వెంకటేశ్, నాళ్ళ చెరువు శంకరప్ప,కోండ నాగేశ్ గౌడ్,ఉప్పల ప్రవీణ్,కౌడే రమేశ్,కౌడే శ్రీనివాస్,బంగరిగళ్ళ నవీన్,కౌడే రూప్ కిరణ్ తదితరులు,మహిళలు , గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బుధవారం రాత్రి జరిగే జాతర, గురువారం ఉదయం స్వామివారి రథోత్సవం కార్యక్రమాలలో భక్తుల పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని నిర్వాహకులు కోరారు.

## గురుకుల పాఠశాలలు ఎంపికైన విద్యార్థులకు తల్లిదండ్రులకు ఘనంగా సన్మానం



**కొడంగల్,(జనంసాక్షి):** గురుకుల పాఠశాలకు ఎంపికైన నవీన ఆదర్శ హైస్కూల్ (11) మంది విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఘనంగా సత్కరిం చారు.గురుకుల పాఠశాలకు ఎంపికైన నవీన ఆదర్శ స్కూల్ నాలుగో తరగతి విద్యార్థులు శిరీష, రిర్షిత్, సాయిచరణ్ ,సృజన్,హారిక, వరుణ్, అభిరామ్, నరేష్ గౌడ్, రాజవర్ధన్ రెడ్డి, ప్రేమ్ రాథోడ్, వెంకటేష్ రాథోడ్ ,విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు పాఠశాల ఫౌండర్ లక్ష్మీ వెంకటయ్య ,ప్రిన్సిపాల్ డి.వి నరేష్ రాజ్ ,వైస్ ప్రిన్సిపల్ సంతోష, ఉపాధ్యాయుల బృందం ఘనంగా శాలువతో సన్మానించారు.విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అభినందించారు.

# అంబలి కేంద్రం అమ్మ చలివేంద్ర

ప్రారంభించిన ఏడుకొండల్



**జిల్లేడు చౌదరిగుడా (జనంసాక్షి):** మండల కేంద్రంలో గత కొద్ది సంవత్సరాల నుంచి అమ్మ చలివేంద్రం ద్వారా స్థానికులంతా ధూప దప్పిక తీర్చుకుం టున్నారు ఎక్కడో పనికి వెళ్లి వస్తున్న బాటసారులు అమ్మ చలివేంద్రం ద్వారా చల్లటి నీళ్లు, రాగి అంబలి తాగి ధూప దప్పిక తీర్చుకుంటున్నారు అంబలి కేంద్రం అమ్మ చలివేంద్రం ప్రారంభించిన ఏడుకొండలు దాదాపుగా రోజు 5000 రూపాయలు ఖర్చు చేసి ప్రజలకు చల్లటి నీళ్లు రాగి అంబలి పోస్తున్నా డు స్థానికులు ఏడు కొండల్‌ను అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమానికి తాసి ల్దార్ జగదీశ్వర్. ఉప తాసిల్దార్ భాస్కర్ గూడెంసర్పంచి స్థానికులు పాల్గొన్నారు.

## మహిళలకు మహాలక్ష్మి పథకం ఎంతగానో దోహదపడుతుంది.. బొంతు శ్రీదేవి యాదవ్

**కాప్రా, (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు ఎంతగానో దోహదపడుతుందని మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ ఆధ్వర్యంలో ఈసీఐఎల్ బస్టాండ్‌లో మహాలక్ష్మి పథకం అవగాహన కార్యక్రమంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం కింద 2026 నాటికి మహిళలకు బస్సు ఛార్జీల రూపంలో రూ. 10 వేల కోట్లకు పైగా ఆర్థిక ప్రయోజనం కల్పించినట్లు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల సౌకర్యం, భద్రత మరియు ఆర్థిక ఉపశమనం కోసం ఈ పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు ప్రయాణికులు పాల్గొన్నారు.



# హకీంపేట్ ఆర్టీసీ డిపోలో మహాలక్ష్మి పథకం విజయోత్సవ వేడుకలు




**శామీర్ పేట్, (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం విజయవంతంగా కొన సాగుతోంది. మంగళవారం రోజు మహిళల సేవ లను గౌరవిస్తూ మల్కాజిగిరి కార్పొరేషన్ పరిధి లోని శామీర్‌పేట్ డివిజన్, హకీంపేట్ బస్ డిపోలో ఆర్టీసీ అధికారులు ప్రత్యేకంగా మహిళల సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి ఇంద్ర హాజరయ్యారు. మహాలక్ష్మి పథకం ప్రభావం రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఇప్పటివరకు సుమారు 290 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలు చేశారన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు సుమారు 10,000 కోట్ల రూపాయలు ప్రయాణ చార్జీల ఆదా జరిగిందని, రాష్ట్రంలోని మహిళలందరికీ అభినందనలు తెలియ జేశారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో సేవలందిస్తు బస్సులలో ప్రయాణిస్తున్న మహిళ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యం ఇస్తోంది మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం, ఎన్నికల హామీ మేరకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నారు. ప్రతిరోజూ ప్రయాణించే మహిళలకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా మారిందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయ్యాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది అని తెలిపారు, మహాలక్ష్మి పథకం మహిళల జీవన విధానంలో గణనీయమైన మార్పు తీసుకు వస్తోంది. రవాణా ఖర్చులు తగ్గించడం ద్వారా మహిళల ఆర్థిక స్థితిని మెరుగుపరచడమే కాకుండా, వారి స్వావలంబనను పెంచు తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు మెకానికల్ ఫోర్ మెన్ రామ్మోహన్, టి ఐ టు శంకర్, సెక్యూరిటీ హెడ్ గార్డ్ సుదర్శన్, ట్రాఫిక్ ఇంచార్జ్ చంటి, గోపు శ్రీనివాస్, వెంకటేష్, నిరంజన్ వెల్ఫేర్ నెంబర్ శ్రీలత, నాగమణి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజబోయిన శ్రీనివాస్ యాదవ్, మహమ్మద్ జాఫర్, నక్క మల్లేష్ గౌడ్, పాల్గొన్నారు.

## వజ్రేష్ యాదవ్‌ను కలిసిన

# ముడుచింతల పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ కౌన్సిల్లర్లు



**శామీర్ పేట్, మార్చి 31(జనంసాక్షి):** ముడుచింతల పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ కౌన్సిల్లర్లు మున్సిపాలిటీ అధ్యక్షులు దోసకాయల వెంకటేశం ఆధ్వర్యంలో మంగళవారం మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగయ్య యాదవ్ ను కలిశారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనుల మంజూరు కొరకు వినతిపత్రం అంద జేశారు. ముఖ్యంగా కీసర ఓఆర్ఆర్ నుండి రామ లింగం పల్లి, ఉద్దేమరి మీదుగా రాజీవ్ రహదారి తుర్కపల్లి వరకు 4 లైన్ ల రోడ్డు విస్తరణ చేపట్టాలని జంగయ్య యాదవ్ ను కోరారు. అలాగే కాంగ్రెస్ పార్టీ కౌన్సిల్లర్ వార్డుల అభివృద్ధి కొరకు ప్రతీ వార్డు కు రు. కోటి నిధులను మంజూరు చేయించి అభివృదికి సహకరించాలని వారు కోరారు. నిధులను మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని సానుకూలంగా స్పందించినట్టు దోసకాయల వెంకటేశం తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గోవర్ధన్ రెడ్డి, మల్లేష్, పాపిరెడ్డి, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ అజిత్ సేనాపతి



**శేరిలింగంపల్లి, (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రం లో జవాబుదారీతనంతో ప్రజలకు పాలనసం దించే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అజిత్ సేనాపతి పేర్కొన్నారు. ఈ మేరకు బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామ చంద్రరావు చేతుల మీదుగా మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఆయన నియామకపట్నం అందుకున్నారు. అనంతరం శేర్లింగంపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ భారతదేశం ప్రస్తుతం ప్రపంచ అగ్రరాజ్యాలలో ఒకటిగా బాసిల్లుతుంది అని అంటే అది భారత ప్రధాని, విశ్వగురు నరేంద్ర మోడీ చలవేనని అన్నారు. భారతీయ జనతాపార్టీ పరిపాలనలోనే తెలంగాణ రాష్ట్రం, శేరిలింగం పల్లి నియోజకవర్గం నిర్మాణాత్మకతతో ముందుకు సాగుతుందని అజిత్ సేనాపతి అభిప్రాయపడ్డారు. రాజకీయ చైతన్యం, సామా జిక భద్రత, ఆర్థిక అభివృద్ధిని సాధించాలంటే రానున్న జిహెచ్ఎంసి, సార్వత్రిక ఎన్నికలలో తప్పకుండా భారతీయ జనతా పార్టీని ఓట్లతో ఆశీర్వదించి ప్రభుత్వ ఏర్పాటు సహకరించాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సేనాపతి పిలుపునిచ్చారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలన తెలంగాణఆత్మాభిమానానికి, నయా రజాకార్ పరిపాలనకు నిదర్శనంగా నిలుస్తోం దని, భవిష్యత్ తరాలకు సుపరిపాలన అందాలంటే... స్వేచ్ఛ తో కూడిన అభివృద్ధి జరగాలంటే... ప్రతి తెలంగాణబిడ్డ అవకాశవాద పార్టీలను పక్కనపెట్టి కాషాయపు జెండాను చేతబూని భారతీయ జనతా పార్టీ గెలుపు కోసం అలుపెరుగని పోరాటం కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర అధినాయకత్వం తనపై నమ్మకంతో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా బాధ్యతను కట్టబెట్టడంపట్ల సంతోషంగా ఉన్నానని, పదవి హోదా కాదని, అది ఒక సమగ్రత బాధ్యతగా ఆయన అభివర్ణించారు. పార్టీ నేతల నమ్మకాన్ని వమ్ము కానీయబోనని, అధిష్టానం ఇచ్చే ప్రతి కార్యాచరణను ఓ సామాన్య కార్యకర్తగా ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ నిర్మాణానికి నిజాయితీగా కృషి చేస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు.

# జన్మదిన సందర్భంగా పరీక్ష అట్టలు పంపిణీ



**పరిగి (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా పరిగి మండలంలోని వీరాలా సుల్తాన్ పూర్ తండ పాఠశాలలో సీతారాములు భార్య హిందు పుట్టినరోజు సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వఇఖఎం ప్యాడ్స్, పెన్స్, పెన్సిల్, తదితర సామగ్రిని, మరియు విద్యార్థులకు భోజనాలు పంపిణీ చెయ్యడం జరిగింది . ఈసందర్భంగా సీతారాములు మాట్లాడుతూ నేను గత సంవత్సరం పెళ్లి చేసుకోవడం జరిగింది మాతో మాఫ్యామిలీ తో కలసి మా భార్య మొట్టమొదటి పుట్టినరోజు ఇలా విద్యార్థుల కు మాకుతోసిన కాడికి సహాయం చెయ్యాలని అనుకున్నాము అదేవిధంగా మేము మా గ్రామంలోని విద్యార్థులకు మా కుటుంబసభ్యులతో కలసి చిరు సహాయాన్ని చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశా ప్రధానోపాధ్యాయులు వీణ యూసుఫ్, ఉపాధ్యాయులు మంచనపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల తరుపున సీతారాములుకు చిరు సన్మానం చెయ్యడం జరిగింది.

# తాండూరు వీర శైవ సమాజం 2026-28 ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల


- **ఏప్రిల్ 26న కౌటింగ్... అదేరోజు ఓట్ల లెక్కింపు.**
- **వివరాలు వెల్లడించిన ప్రధాన ఎన్నికల అధికారి బిర్కడ్ నారాయణ**



**తాండూరు మార్చి 31(జనంసాక్షి):** తాండూర్ నియోజకవర్గంలో అతిపెద్ద సమాజమైన వీరశైవ సమాజం తాండూర్ 2026 2028 ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ విడుదల చేశారు. ఏప్రిల్ 26వ తేదీన ఎన్నికల నిర్వహించబడతాయని సమాజ ఎన్నికల ప్రధాన అధికారి బిర్కడ్ నారాయణ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని వీరశైవ సమాజం కార్యాలయంలో ఎన్నికల నోటిఫికేషన్ ను ఎన్నికల ప్రధాన నిర్వహణ అధికారి బిర్కడ్ నారాయణ, మరియు సహాయ నిర్వహణ అధికారులు కొత్తపల్లి ప్రకాష్, కోల్లి సతీష్ కుమార్, చాట్ల రాజశేఖర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాండూర్ నియోజకవర్గంలో అతిపెద్ద సమాజం అయిన వీరశైవ సమాజం 2026-28 సంవత్సరంకు గాను ఎన్నికలు నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. ఇందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లుగా పేర్కొన్నారు. ఏప్రిల్ 8వ తేదీ నుండి ఏప్రిల్ 27వ తేదీ వరకు ఎన్నికల నియమావళి అమలులో ఉంటుందని తెలిపారు. ఏప్రిల్ 8వ తేదీ నుండి ఏప్రిల్ 12 వ తేదీ వరకు నామినేషన్ పత్రాల స్వీకరణ, ఏప్రిల్ 13వ తేదీన నామినేషన్ పత్రాల పరిశీలన జాబితా విడుదల, ఏప్రిల్ 14వ తేదీన ఉపసంహరణ తుది జాబితా మరియు లాటరీ పద్ధతిన క్రమ సంఖ్యను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఏప్రిల్ 15వ తేదీ నుండి 23వ తేదీ వరకు ప్రాక్సి ఓటు ఫారం పొందవచ్చునని అలాగే ఏప్రిల్ 15వ తేదీ నుండి 24వ తేదీ వరకు ప్రాక్సి ఓటు హక్కు పత్రాలను అందిస్తామని తెలిపారు ఆ తర్వాత ఏప్రిల్ 26వ తేదీన ఉదయం 8 గంటల నుంచి 3 గంటల వరకు ఎన్నిక ఓటింగ్ నిర్వహణ జరుగుతు న్నట్లుగా వేల్లడించారు. అదే విధంగా ఎన్నికలను ప్రశాంత వాతావరణం లో జరు పుటకు సభ్యులందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు గత పాలకుల కార్యవర్గం పూర్తిగా రద్దు అయినట్లుగా తెలియజేశారు. సమాజం ఎన్నికల నిర్వహణలో సలహాలు సూచనలు సందేహాల కోసం ఎన్నికల కార్యాలయంలో పనివేళలో సంప్రదించవచ్చు అని పేర్కొన్నారు.

# పెద్దింటి నవీన్‌కు శుభాకాంక్షలు

## తెలిపిన డాక్టర్ రాజశేఖర్ రెడ్డి



**వికారాబాద్ (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా పెద్దింటి నవీన్ కుమార్ ఎన్నికైన సందర్భంగా మంగళవారం నాడు భారతీయ జనతా పార్టీ వికారాబాద్ జిల్లా మాజీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ కన్వీనర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి నవీన్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు, క్రిందిస్థాయి నుండి కష్టపడి పార్టీ అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసే వ్యక్తికీ పార్టీ రాష్ట్ర నాయకత్వం గుర్తించి ఇంతటి పదవి ఇవ్వడం హర్షించదగ్గ విషయం అన్నారు, కష్టపడుతూ అంచలంచలుగా ఎదుగుతున్న పెద్దింటి నవీన్ రాబోయే రోజుల్లో వికారాబాద్ ప్రజలకు ప్రజాప్రతినిధిగా ఉన్నతమైన స్థానంలో సేవలందించాలని కోరుకుంటూ శు భాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి లక్ష్మయ్య, సోషల్ మీడియా కార్యదర్శి రాఘవేందర్, మీడియా కన్వీనర్ మోహన్ రెడ్డి, దన్నారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ, వార్డు సభలను విజయవంతం చేయండి

### అధికారులకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి ఆదేశాలు

**రంగారెడ్డి ప్రతినిధి (జనంసాక్షి) :** ఏప్రిల్, 2 నుండి నిర్వహించే గ్రామ, వార్డు సభలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులు, ఆర్డీఓలు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ వార్డు సభలు సమార్ధవంతంగా నిర్వహించాలని, పాఠశాల/ పంచాయతీభవన్/ బహిరంగ ప్రదేశం/ ఏదైనా ఇతర అనువైన వేదికను ఏర్పాటు చేసి ఉదయం 10 గంటలకు ప్రారంభించాలని, గ్రామ వార్డు సభలలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, గౌరవ మంత్రులకు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలకు ముందస్తు సమాచారం ఇవ్వాలని, సభలను రాష్ట్ర గీతంతో ప్రారంభించాలని, గౌరవ ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించాలని, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు చదివి వినిపించాలని సూచించారు. ప్రస్తుతం అమలులో ఉన్న సంక్షేమ అభివృద్ధి పథకాల పై చర్చించాలని, గ్రామ సభలలో సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శులు సంబంధిత శాఖల అధికారులు గ్రామ పెద్దలు స్వయం సహాయక సంఘాల సభ్యులు యువత రైతులు మహిళా సంఘాలు స్వచ్ఛంద సంస్థలు ఉండేలా చూడాలని సూచించారు. మహిళలు వృద్ధులు కూర్చునేందుకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయాలని, ప్రదర్శన కోసం స్క్రీన్ మరియు ప్రొజెక్టర్ ఏర్పాటు చేయాలని, త్రాగునీరు, నీడ కోసం ఏర్పాట్లు చేయాలని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభ బ్యానర్ ప్రదర్శించాలని సూచించారు. అధికారులు అందరూ సమన్వయంతో పని చేసి గ్రామ సభలను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, ఆర్డీఓలు, జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణ రెడ్డి, డిపిఓ సురేష్ మోహన్, సిపిఓ సౌమ్య, సంక్షేమ శాఖల అధికారులు రామరావు, నవీన్ కుమార్ రెడ్డి, కేషు రామ్, పద్మావతి, పిడి డీఆర్డీఏ శ్రీలత, జీఎం ఇండస్ట్రీస్ శ్రీలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి ఉషా, ఉద్యానవన శాఖ అధికారి సురేష్, మత్సశాఖ అధికారి పూర్ణిమ, పిడి హౌసింగ్ చంప్లా నాయక్, విద్యాశాఖ అధికారి సుశిందర్ రావు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈవోగా వెంకటయ్య కృషి, నిబద్ధత అభినందనీయం

### ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు మార్చి 31(జనంసాక్షి)** విధి నిర్వహణలో వెంకటయ్య అంకితభావం ఇతరులకు ఆదర్శంకావాలిని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తాండూర్ మండల ఎంఈవోగా సేవలందిస్తూ పదవి విరమణ పొందిన వెంకటయ్య ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెంకటయ్య ఉపాధ్యాయుడిగా,ఎంఈఓగా సుదీర్ఘకాలం పాటు తాండూర్ ప్రాంతంలో విద్య అభివృద్ధికీ కృషి చేస్తూ ఎంతో మంది పేద విద్యార్థుల ఉన్నతికీ కృషి చేయడం జరిగిందని ,అదేవిధంగా విద్యా రంగ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు, విధి నిర్వహణలో వెంకటయ్య అంకితభావం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు..పదవి విరమణ అనంతరం కూడా సమాజానికి తన అనుభవంతో సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ళ నర్సింలు గారితో పట్టణ కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

## నాటు కోళ్లను నమిలి మింగిన వీధి కుక్కలు



**నవాబుపేట్ మార్చి 31 (జనంసాక్షి)** డ్వాక్రా గ్రూపు సంఘాల నేతృత్వంలో కూలినాలిచ్చేసి కుదవబెట్టి డ్వాక్రా గ్రూపు సంఘాలలో పొదుపు చేసి అప్పులు చేసి తిప్పలు కాకుండా బ్రతుకు జరుగ కొరకు ఎన్నో బాధలు పడుతున్నామని డ్వాక్రా మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి జీవన్ జ్యోతి పొదుపు సంఘం ఆధ్వర్యంలో నవాబుపేట్ మండలం పరిధిలోని పులుమామిడి గ్రామానికి చెందిన నూర్జాన వేగం గత నెలకు క్రితం జీవన్ జ్యోతి గ్రూప్ ఆధ్వర్యంలో నాటు కోళ్లను జీవన్ జ్యోతి గ్రూప్ సభ్యులకు కోళ్లను పెంచుకోవడానికి పొదుపు సంఘం ఆధ్వర్యంలో మూడు యూనిట్ల ప్రకారం మొట్టమొదటి యూనిట్ 2000 రూపాలు కఠినట్లయితే 18 కోడి పిల్లలను ఇస్తుంది అలా మూడు యూనిట్లు ప్రకారం 54 కోడి పిల్లలను అందజేసినారు. 54 కోడి పిల్లలకు 6000 రూపాయలు పరుపు సంఘంలో జమ చేసినట్లయితే వాటిని మూడు నెలల వరకు వాటికి సరిపడే దానను అందించి పెంచి పెద్దగా చేసి వాటిని అమ్ముకున్నట్లయితే 6000 రూపాయలు ఖర్చు చేసినట్లయితే 60,000 సంపాదించే అవకాశం ఉందని గ్రూపు సభ్యుల సమావేశం ఏర్పరచుకొని నూజన్ బేగం కు అప్పగించారు. గత నెల నుండి వాటికి కోడి పిల్లలకు కావలసిన ఆహారం వేసి పెంచి పెద్ద చేస్తున్నారు. సోమవారం అర్ధరాత్రి వీధి కుక్కలు జాలిలోకి వెళ్లి 48 నాటు కోడి పిల్లలను కొరికి చంపినాయి. రాత్రి రెండు గంటల సమయంలో నిద్రలో ఉన్న నూర్జహాన్ బేగం ఆమె భర్త షాబుద్దీన్ కోళ్లకు వేసిన జాలి దగ్గరికి వెళ్లి చూడగా జారిలో వీధి కుక్క కోళ్లను చింపి చింపి చంపేసింది. వెంటనే శబద్దీన్ కర్ర తీసుకొని వీధ కుక్కను కొట్టి చంపాడు. జాలి బంధించగా అందులోకి కుక్క ఎలా వెళ్ళిందో అర్థం కావడంలేని గత నెల నుంచి ఏ పని లేక నాటుకోడిని పెంచి పెద్దగా చేసుకుని బ్రతుకుదామని అనుకున్న అంతలో వీధి కుక్కలు కోళ్ల పిల్లను నాశనం చేశాను బోరున ఏడవ సాగింది. వెంటనే గ్రామ డ్వాక్రా సంఘాల వివో గారికి సమాచారం ఇవ్వగా వారు వచ్చి పరిశీలించారు. ప్రభుత్వపరంగా ఇచ్చిన 54 కోళ్లను గత నెల నుంచి పుట్టిన బిడ్డ ఎలా పెంచుతామో అలా అవుట్ కి పప్పు ధాన్యాలు మంచినీళు వాడికి వాడికి కావలసిన సదుపాయాలు ఏర్పాటు చేసుకొని బ్రతుకుదామని సరికి ఇంత ఘోరము జరిగిందని డ్వాక్రా సంఘాల మహిళలందరూ బోరున విలపించారు. ఈ సంఘటనను డ్వాక్రా సంఘాల అధికారులకు తెలియజేస్తూ జీవన్ జ్యోతి సంఘం సభ్యురాలు ఏకమై నూర్జాన్ వేగమును బేగం కు చేదోడు వాదోడుగా ఉండినష్టం పరిహారాన్ని అందించే విధంగా అందిస్తామని గ్రామస్తులు తెలిపారు.

## భవన నిర్మాణ కార్మికుల భద్రతే లక్ష్యం

### సైబరాబాద్ పోలీస్ బాస్ డాక్టర్ ఎం. రమేష్



**శేరిలింగంపల్లి, మార్చి 31 (జనంసాక్షి) :** సైబరాబాద్ కమిషనరేట్ పరిధి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం, భద్రత మరియు భీమాపై అవగాహన కల్పించేందుకు మంగళవారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి సైబరాబాద్ పోలీస్ బాస్ డాక్టర్ ఎం. రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ అవగాహనా కార్యక్రమానికి కొల్లూరు, నార్సింగి, గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ల పరిధికి చెందిన భవన నిర్మాణ కార్మికుల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు లేబర్ డిపార్ట్‌మెంట్, మున్సిపల్ కార్పొరేషన్, ప్రావిడెంట్ ఫండ్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి, కార్మికుల చట్టపరమైన హక్కులు, ప్రభుత్వ పథకాలు మరియు ఇన్సూరెన్స్ ప్రయోజనాలపై సమగ్రంగా తెలియజెప్పారు. కార్మికులు పనిచేస్తున్న ఆయా ప్రదేశాలలో ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు భద్రతా ప్రమాణాలను పాటించాల్సిన విధివిధానాలపై సమగ్ర విశ్లేషణ నిర్వహించారు. ఇందులో భాగంగా సైబరాబాద్ సిపి డాక్టర్ ఎం. రమేష్ మాట్లాడుతూ... మహిళలు, చిన్నారుల విషయంలో లేదా ప్రమాదాలు జరిగినప్పుడు గుర్తింపులో ఎదురయ్యే సమస్యలను నివారించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. లేబర్ క్యాంపుల్లో స్పష్టమైన, నిర్దిష్టమైన నిబంధనలు, భద్రతాచర్యలు కచ్చితంగా అమలు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ వంటి ప్రయోజనాలు కార్మికులకు అందేలా సంబంధిత శాఖలతో కలిసి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలపై లేబర్ క్యాంపుల్లో తరచూ తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని సిపి ఆదేశించారు. ప్రమాదాలు లేదా కేసులు జరిగినప్పుడు బాధితులతో సానుభూతితో వ్యవహరించాలని, దూర ప్రాంతాల నుండి వచ్చిన కార్మికులకు కనీస వసతి సౌకర్యాలు, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని సూచించారు. కార్మికుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని, ప్రమాద బీమా, ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలను ప్రమానుసారంగా నిర్వహించి వారి ఆరోగ్యం పట్ల జవాబుదారీతనాన్ని కలిగి ఉండాలని సంబంధిత అధికారులకు సిపి సూచించారు. ఆరోగ్య పరీక్షా శిబిరాలు నిర్వహించి వారి సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, చట్ట నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు. లేబర్ క్యాంపుల్లో సిసి కెమెరాలు, యాక్సెస్ కంట్రోల్ వంటి భద్రతా వ్యవస్థలు ఏర్పాటు చేయాలని, కార్మికులకు సేఫ్టీ ట్రైనింగ్, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని వివరించారు. అదనంగా, లేబర్ క్యాంపుల్లో తగిన లైటింగ్ ఏర్పాటు చేయడం, ప్రతి కార్మికుడి పూర్తి వివరాలను నమోదుచేసి భద్రపరచడం అవసరమన్నారు. కార్మికులు పనికి వెళ్లే సమయంలో వారి పిల్లల కోసం విద్యా అవకాశాలను, పాఠశాలలకు వెళ్లేలా ప్రత్యేక ప్రోత్సాహం కల్పించి, అవసరమైన మౌలిక వసతులు అందించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. పి.ఎఫ్ ప్రాంతీయ కమిషనర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగుల భవిష్యత్ భద్రత కోసం ఈపిఎఫ్ అండ్ ఎంపి చట్టం అమలు ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ చట్టం నిర్దిష్ట సంఖ్యకు పైగా ఉద్యోగులు ఉన్న సంస్థలకు వర్తిస్తుందని, ఒకసారి అమల్లోకి వచ్చిన తరువాత ఉద్యోగుల సంఖ్య తగ్గినా కూడా కొనసాగుతుందని వివరించారు. నిర్దిష్ట వేతన పరిమితి వరకు ఉన్న ఉద్యోగులకు పిఎఫ్ సభ్యత్వం తప్పనిసరి అని, ఉద్యోగి అంటే సంస్థలో వేతనం కోసం పనిచేసే ప్రతి వ్యక్తి అని పేర్కొన్నారు. ఈ చట్టం కింద ప్రావిడెంట్ ఫండ్, పెన్షన్, ఇన్సూరెన్స్ పథకాల ద్వారా ఉద్యోగులకు భవిష్యత్‌లో ఆర్థిక భద్రత కల్పించబడుతుందని చెప్పారు. ప్రత్యేక పథకాలద్వారా గతంలో నమోదుకాని ఉద్యోగులను స్వచ్ఛందంగా నమోదు చేసుకునే అవకాశం కల్పించామని తెలిపారు. కొత్తగా ఉద్యోగాల్లో చేరిన వారికి ప్రోత్సాహకాలు అందించే పథకాలు కూడా అమల్లో ఉన్నాయని, వాటి ద్వారా ఉద్యోగులకు ఆర్థిక సహాయం లభిస్తుందని పేర్కొన్నారు. సంస్థలు ఉద్యోగుల వివరాలను సక్రమంగా నమోదు చేసి, సమయానికి చెల్లింపులు చేయడంతో పాటు నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. లేబర్ డిపార్ట్మెంట్ జాయింట్ కమిషనర్ శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ పనిచేసే ప్రదేశాల్లో కార్మికుల హక్కులు, వారి ప్రయోజనాల కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల పూర్తి వివరాలు సేకరించి వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కార్మికులకు కనీస వేతనాలు తప్పనిసరిగా చెల్లించడంతో పాటు, అదనపు పని చేస్తే ఓవర్‌టైం వేతనం ఇవ్వాలని చెప్పారు. సిఎంసి డిప్యూటీ కమిషనర్ జ్యోతి మాట్లాడుతూ నిబంధనలు పాటించని నిర్మాణ సైట్లపై జరిమానాలు విధించడంతో పాటు అవసరమైతే కఠిన చర్యలు కూడా తీసుకుంటామని తెలిపారు. కార్మికులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడం, మరుగుదొడ్లు, తాగునీరు వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం తప్పనిసరి అని సూచించారు. పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతను కాపాడాలని, లేకపోతే కార్మికులు వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి జోన్ డిసిపి సిహెచ్ శ్రీనివాస్, శేర్లింగంపల్లి అడిషనల్ డిసిపి ఎం. ఉదయ్ రెడ్డి, ప్రాంతీయ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ దుర్గాప్రసాద్, పిఎఫ్ కమిషనర్ మనోజ్ కుమార్, కార్మికశాఖా జాయింట్ కమిషనర్ శ్యామ్ సుందర్ రెడ్డి, సిఎంసి డిప్యూటీ కమిషనర్ కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ప్రభుత్వ ఉద్యోగస్తులకు పదవి విరమణ సహజమే



**నవాబుపేట్ మార్చి 31 (జనంసాక్షి)** ప్రభుత్వ ఉద్యోగస్తులకు పదవి విరమణ కావడం సహజమే అంటూ నవాబుపేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలోని సూపర్వైజర్ బ్యుల పదవి విరమణ పొందినారు. గత 39 సంవత్సరాలు అనేక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు ఎంతో చేయవలసి నా ఘనత ఆమెకే దక్కిందని నవాబుపేట్ గ్రామ సర్పంచ్ గాజుల గూడా నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఏ కార్యక్రమం చేయడానికి వెళ్లిన మానవసేవే మాధవసేవ అంటూ ప్రతి మనిషికి విద్య వైద్య ఉందంట అయితే సమాజానికి మంచి సేవకులుగా జరిగిన ఆయన అన్నారు. నవాబుపేట్ మండలం ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రోహిత్ మాట్లాడుతూ సూపర్వైజర్ గా నవపేట్ ప్రభుత్వ ఆసుపత్రిలో గత ఏడు సంవత్సరాల ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన వైద్యులకు అన్ని విధాల సదుపాయాలు ఏర్పాటు చేసి వారికి వైద్య పరీక్షలు అందించిన ఘనత బ్యుల కు దక్కిందని ఆయన అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్వైజర్ గా పనిచేస్తూ ఆశ వర్కర్ నుండి ఏఎన్ఎం, జేఎన్ఎం లకు అన్ని విధాలు అందించిన ఘనత సూపర్వైజర్ కి దక్కిందని డాక్టర్ పేర్కొన్నారు. మండల పరిధిలో ఉన్న 8సబ్ సెంటర్లకు వెళ్లి తనిఖీలు చేసి గ్రామాలలో ఉన్న ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి కావలసిన మందులను అందించి వారికి బయట పరీక్షలు నిర్వహించారని వారు అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలు అక్కడే స్థిరంగా నివాసం ఉంటూ ఆసుపత్రిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆసుపత్రికి వచ్చి ప్రజలకు అన్ని విధాల మధ్య సేవలు అందించి ఆస్పత్రిలోన ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు అధికారులకు సమాచారం ఇచ్చి ప్రజలకు ఉన్న సమస్యలు తీర్చడం ఘనత ఆమెకే అని అన్నారు. పదవి విరమణ పొందిన సూపర్డెంట్ కుటుంబంలో వారికి చేదురుగా ఐదుగురు అక్క చెల్లెలు ఉన్నారు. అందులో ముగ్గురు హెల్త్ డిపార్ట్మెంట్లో ప్రజల సేవలకు వారు ముందుండి ప్రజల సమస్యలు తీర్చిన ఘనత వారిదే అని అన్నారు. ఈ పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న వికారాబాద్ జిల్లాలోని వివిధ మండలాల సూపర్డెంట్లు, సూపర్వైజర్లు, నీ ఆస్పత్రి సూపర్డెంట్లు సూపర్డెంట్లు, ఏఎన్ఎంలు, జీఎన్ఎమ్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# అక్షర యోధులకు అండగా అశోక్

## టీయూడబ్ల్యూజే హెచ్-143 తెంజు నియోజకవర్గ అధ్యక్షుడిగా ఏకగ్రీవ ఎన్నిక



**ఇబ్రహీంపట్నం, మార్చి 31(జనం సాక్షి )** : జర్నలిస్టుల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేసే టీయూడబ్ల్యూజే (హెచ్ 143) తెంజు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పగ్గాలను సమర్థవంతమైన నాయకుడు సేవా తత్పరుడు వరికుప్పల అశోక్ చేపట్టారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని వైష్ణవి గార్డెన్‌లో నిర్వహించిన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్, ప్రధాన కార్యదర్శి గాదం రమేష్, నియోజకవర్గ అధ్యక్షులు సూరమోని సత్యనారాయణ సమక్షంలో అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని జర్నలిస్టులు ఆయన ఎన్నిక పట్ల హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.కేవలం వార్తలు రాయడమే కాకుండా తన తోటి జర్నలిస్టుల క్షేమం కోరే వ్యక్తిగా అశోక్‌కు మంచి పేరుంది. నియోజకవర్గంలో ఏ జర్నలిస్టుకు ఏ చిన్న ఆపద వచ్చినా అది అర్ధరాత్రి అయినా సరే.. పిలవగానే స్పందించి రంగంలోకి దిగడం ఆయన ప్రత్యేకత. జర్నలిస్టుల కుటుంబాల్లో ఎదురయ్యే అనారోగ్య సమస్యలు లేదా ఆర్థిక ఇబ్బందుల సమయంలో స్వయంగా చొరవ తీసుకుని అండగా నిలుస్తున్నారు. తోటి విలేకరులకు వ్యక్తిగతంగా కూడా ఆర్థిక సాయం అందజేస్తూ వారి కష్టాలను పంచుకోవడంలో ఆయన ఎప్పుడూ ముందుంటారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులకు అందాల్సిన సంక్షేమ ఫలాల విషయంలో వరికుప్పల అశోక్ కీలక పాత్ర పోషించారు. నియోజకవర్గంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం నుండి రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలు ఇతర రాయితీలను మంజూరు చేయించడంలో ఆయన చేసిన కృషి ఎనలేనిది. పైస్థాయి అధికారులతో ప్రజాప్రతినిధులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ క్షేత్రస్థాయి జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల నుండి ప్లాట్ల వరకు ప్రతి విషయంలోనూ అశోక్ తనదైన ముద్ర వేశారు. ఎన్నిక అనంతరం వరికుప్పల అశోక్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జిల్లా నియోజకవర్గ నాయకత్వానికి మరియు సహచర జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలిపారు.యూనియన్ కార్యకర్తగా ప్రారంభమైన నా ప్రయాణం నేడు అధ్యక్షుడిగా మీ సేవ చేసే స్థాయికి చేరడం గర్వంగా ఉంది. ప్రతి జర్నలిస్టు ఆత్మగౌరవాన్ని కాపాడటం, వారి కుటుంబాలకు భరోసా ఇవ్వడమే నా ప్రధాన లక్ష్యం. ప్రభుత్వం ఏదైనా, మన హక్కులను పోరాడి సాధించుకుందామని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పి.వెంకటేష్, రాష్ట్ర నాయకులు బిరుదు చందర్, పల్లె వెంకన్న, రాఘవేంద్ర చారి, హరికృష్ణ రెడ్డి మరియు నియోజకవర్గంలోని సీనియర్ జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని అశోక్‌ను ఘనంగా సన్మానించారు.



# స్పీకర్‌కు సన్మానం

**మోమిన్‌పేట, మార్చి 31 (జనంసాక్షి)** : మారుమూల గ్రామాల అభివృద్ధి కోసం అధిక నిధులు కేటాయించి గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పట్టే విధంగా చర్యలు తీసుకుంటున్న తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పేట కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు వేమారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానం చేశారు ఈ సందర్భంగా వేమారెడ్డి మాట్లాడుతూ ప్రతి పల్లెకు అభివృద్ధి కోసం డ్వాక్రా భవనాలు వర్క్ షెడ్లు అంగన్వాడి భవనాలు మురుగు కాలువలు నిర్మాణం సీసీ రోడ్లు నిర్మాణం కోసం అత్యధిక నిధులు కేటాయించి గ్రామాలను అభివృద్ధి పరచడం కోసం సహాయ సహకారాలు అందిస్తున్న శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కు మండల ప్రజలు ఎన్నటికీ మరువరని ఆయన అన్నారు మండలంలో ఇందిరమ్మ ఇండ్లు అత్యధికంగా మంజూరు చేసి లబ్ధిదారులందరికీ న్యాయం చేశారని ఆయన చేసిన సహాయం ఎప్పటికీ మరువలేని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బందయ్య బాబు మేక వనం పల్లి శేఖర్ నర్సింలు దేవరంపల్లి తదితర గ్రామాల నాయకులు పాల్గొన్నారు.



# సకాలంలో రుణాలు చెల్లించి సహకార సంఘంనికి తోడ్పాటును ఇవ్వండి

**పెద్దేముల్, మార్చి 31(జనంసాక్షి)** : సకాలంలో రుణాలు చెల్లించి సహకార సంఘంనికి తోడ్పాటును ఇవ్వండి అని పర్సన్ ఇంచార్జ్ ఎన్.సురేష్,తాండూర్ ఎస్బిఐ మేనేజర్ శ్రీనివాస్ సంగారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సొసైటీలో,50వ. వార్షికోత్సవ సర్వసభ్య సమావేశం, సీఈఓ జి మురళీధర్,అధ్యక్షతన నిర్వహించారు. మొదటగా రైతు సేవ సహకార సంఘం 2025 -26 వార్షిక సంవత్సరపు నివేదికను, సొసైటీ మేనేజర్ (సీఈవో) మురళీధర్ చదివి వినిపించినారు. అనంతరం వారు మాట్లాడుతూ సొసైటీలో సభ్యులుగా ఉన్న రైతులకు,సొసైటీ ద్వారా లోన్ ఇచ్చామన్నారు. రైతులు ప్రతి సంవత్సరం తీసుకున్న రుణాలకు రెన్యువల్ చేసుకోవాలని తెలిపారు. ఈ సంవత్సరం 2025 26 వసూలు దాదాపుగా 50% నుండి 60% వరకు రికవరీ చేశామన్నారు.అలాగే దీర్ఘకాలిక అప్పులు పూర్తిగా స్తంభించినవి కాబట్టి రైతులు సకాలంలో రెన్యువల్ చేయాలన్న. సొసైటీలో మొత్తం 1446,మంది సభ్యులు ఉన్నారు. వారిలో కొంతమంది దీర్ఘకాలిక అప్పులు చిన్న వ్యాపార అప్పులు,పంట అప్పులు, అసలు పై రావాల్సిన వడ్డీ 4 కోట్ల 33 లక్షల 91 వెయ్యి రావాల్సి ఉంది కనుక మధ్యకాలిక అప్పులు ఉన్న రైతులకు వడ్డీ రాయితీ కూడా వెసులుబాటు కల్పిస్తామని తెలియజేశారు. మా బ్యాంకు ఇంకా మంచి లాభాలలో నడిపించడానికి మేము, మా సిబ్బంది మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని రైతులకు కావాల్సిన అన్ని విధాల వివరాలు అందుబాటులోనికి తేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ సర్పంచ్ ఎర్ర బాలప్ప. కిషన్ రావు. సొసైటీ సిబ్బంది పెంటయ్య, ఫయాజ్. ప్రవీణ్ కుమార్. మానెప్ప, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



# క్షేమంగా ఇంటికి చేరడమే ‘అర్రైవ్ - అలైవ్’ లక్ష్యం

## కొడంగల్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభం

## వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్

**కొడంగల్ ,మార్చి 31 (జనం సాక్షి)** : ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కొడంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన ‘అర్రైవ్ - అలైవ్’ (ూతీతీఱజవ ాశ్రీఱజవ) మరియు డ్రగ్స్ నివారణ అవగాహన సదస్సు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ గారు ముఖ్య అతిథిగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డ్రైవర్ల కోసం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని పరిశీలించి, పలువురికి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ, నేటి యువత దేశానికి వెన్నెముక అని, అటువంటి యువశక్తిని నిర్వీర్యం చేసేందుకు డ్రగ్స్ మాఫియా పన్నుతున్న కుట్రల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. డ్రగ్స్ అనే మత్తు ఊబిలో చిక్కుకుని బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల సరఫరా గురించి ఎలాంటి సమాచారం ఉన్నా భయం లేకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని ఎస్పీ గారు భరోసా ఇచ్చారు.అనంతరం ‘అర్రైవ్ - అలైవ్’ కార్యక్రమ ఉద్దేశాన్ని వివరిస్తూ.. ప్రతి రోజూ ఉపాధి కోసం బయటకు వెళ్లే వ్యక్తులు తిరిగి క్షేమంగా తమ కుటుంబ సభ్యుల వద్దకు చేరుకోవడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా వాహనదారులు, డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను తు.చ తప్పకుండా పాటించాలని, రోడ్డు భద్రత పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. డ్రైవింగ్ చేసేటప్పుడు చూపు స్పష్టంగా ఉండటం అత్యంత కీలకమని, అందుకే డ్రైవర్ల కోసం ఈ ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రతి డ్రైవర్ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు, కంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, కొడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డి, ఎస్ఐ సత్యనారాయణ, ఎంపీఐ వసంత్, కొడంగల్ వైస్ చైర్మన్ శంకర్, స్థానిక కౌన్సెలర్లు, పోలీస్ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో యువత, వాహనదారులు పాల్గొన్నారు.

# సమాచారం లేకుండా సీఎంఆర్‌ఎఫ్‌లు పంపిణీ చేస్తారా?



**మోమిన్ పేట మార్చి 31 (జనం సాక్షి)** : మోమిన్ పేట మండలంలోని కొత్త కోల్కొంద గ్రామానికి చెందిన రాఘవేందర్ రెడ్డి కి సంబంధించిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు సంబంధిత మోమిన్ పెట్ మండల ఎమ్మార్వో కార్యాలయంలో గాని ఎంపీడీవో కార్యలయం లో గాని లేకపోవడంతో సంభవిత ఫిర్యాదారుడు సంబంధిత కార్యాలయంలో అడిగినప్పటికీ ఎటువంటి స్పందన లేని కారణంగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసారు .సంబంధిత గ్రామ సర్పంచ్ రాష్ట్ర తెలంగాణ సర్పంచ్ సంగం ప్రధాన కార్యదర్శి కరణం కీర్తి రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుండి విడుదలైన సీఎం రిలీఫ్ ఫండ్ వచ్చినప్పటికీ అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. ఈ విషయమై వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా డిపిఓ కార్యాలయంలో వికారాబాద్ ఆర్డీవో కార్యాలయంలో బాధితుడితో కలిసి ఫిర్యాదు చేసినట్టు ఆమె తెలిపారు ప్రభుత్వం నుండి వస్తున్న సంక్షేమ పథకాలు సంబంధిత లబ్ధిదారులకు అందకుండా తమ వద్ద ఉంచుకోవడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. ఆదివారం(29 మార్చ్ రోజు అధికారులు లేకుండా అధికార పార్టీ నాయకులు మండల పరిషత్ ఆవరణ లో సంబంధిత సర్పంచ్ లకు సమాచారం ఇవ్వకుండా చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారని రాష్ట్ర సర్పంచ్ల సంఘం ప్రధాన కార్యదర్శి కరణం కీర్తి రామకృష్ణ పేర్కొన్నారు